నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శనివారం 25 ఫిబ్రవరి 2023



విద్యార్థులకు కళ్ళజోడు అందజేత

నవతెలంగాణ - జడ్చర్ల

పట్టణంలోని బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండో విడత కంటి వైద్య శిబిరంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి 25 మందికి స్థానిక వార్డు కౌన్సిలర్ రఘురాం గౌడ్ తన సొంత డబ్బులతో కళాద్దాలను కొనివ్వడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్ కౌన్సిలర్లు రఘురాం గౌడ్ ప్రశాంత్ రెడ్డి నందకిషోర్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రనిల్ చందర్ పాలాది రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులందజేత



గండీడ్ : ఉమ్మడి గండీడ్ మండలానికి చెందిన 16 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం కొప్పుల మహేశ్ రెడ్డి దేశాయిపల్లి ఎక్స్‌రోడ్‌వద్ద రూ.6,85,500 చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు వరమన్నారు. ప్రజల సంక్షేమ బీఆర్ఎస్ లక్ష్యమని,పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు పెంట్యానాయక్ బిక్షపతి,రామచంద్ర రెడ్డి, కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

చిన్నోనిపల్లి రిజర్వాయరు మాకొద్దు

- గద్వాలకు చుక్క నీరు అందని ప్రాజెక్టు
- 2600 ఎకరాల ఆయకట్టు నీటిమునక
- ప్రాజెక్టును పరిశీలన
- నేడు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాక



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఇప్పటికే నెట్టెంపాడు ప్రాజెక్టులో చిన్నోనిపల్లి గ్రామ ప్రజలు ఇక్కట్ల పాలయ్యారు. పునరావాస పనులు ముందుకు సాగడం లేదు. ఇండ్ల పూర్తి కాకపోవడంతో ఒకో ఇంట్లో మూడు నాలుగు కుటుంబాలున్నాయి.చిన్నోనిపల్లి గ్రామ సమీపంలో ఈ నెట్టెంపాడు నిర్మించడంతో సమస్యలతో సతమవుతున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో బాగంగా చిన్నోనిపల్లి రిజర్వాయరును 1.5 టీఎంసీల నీటి అవసరాల కోసం నిర్మించారు.

2007లోనే పనులు మొదలు పెట్టినా.. నేటికీ పూర్తి కాలేదు.3600 కుటుంబాల నుంచి 2500 ఎకరాలను సేకరించారు. నిర్వాసితుల కోసం అంతంపల్లి శివారులో 421 సర్వే నెంబరులో 50 ఎకరాలను పునరావసం కోసం సేకరించారు. ప్రభుత్వ అలసత్వం వల్ల పనులు నిలిచిపోయాయి.

అవసరం లేని పనులు

చిన్నోనిపల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు అవసరం లేనిది. ముఖ్యంగా తెలంగాణ అవసరాల కోసం గాకుండా రాయల సీమకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.చుక్క నీటి అవసరం లేని ఈప్రాజెక్టు మాక అవసరం లేదని రైతులు ఏడాది కాలంగా పనులు అడ్డుకుంటున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పనులు నిలిపేసి రైతులకు భూములు అప్పగించాలని రైతు సంఘాల నాయకులు తెలిపారు.

పేదల భూములు పేదలకు ఇవ్వాలి

గట్టు ప్రాంతంలో నిర్మిస్తున్న చిన్నోనిపల్లి ప్రాజెక్టు పరిశీలనకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వస్తున్నారు. ఇక్కడ ప్రాజెక్టు పనులను ఆయన పరిశీలన చేయనున్నారు. తర్వాత ప్రాజెక్టు పరిధిలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా ఉద్యమాలకు సిద్ధం అవుతున్నారు.

చిన్నోనిపల్లి ప్రాజెక్టు పరిశీలనకు తమ్మినేని

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అవసరాల కోసం నిర్మించాలని తలపెట్టిన చిన్నోనిపల్లి రిజర్వాయర్ అవసరం. ఇప్పుడు లేకుండా పోయింది. ముఖ్యంగా గట్టు మండల పరివాహక ప్రాంతం సశ్యశ్యామలం చేయడానికి ఉద్దేశించిన ఈపథకం ఈ ప్రాంత ప్రజలకు ఏమాత్రం ఉపయోగ పడటం లేదు. దీంతో ఈ ప్రాజెక్టు కోసం సేకరించిన భూములను తిరిగి ఇవ్వాలని గట్టు ప్రాంత రైతులు అన్నారు. మాకు ఉపయోగపడని ప్రాజెక్టుకు మేము ఎందుకు నీళ్లు ఇస్తామని ప్రశ్నిస్తున్నారు. అందుకే ప్రాజెక్టు పరిశీలన కోసం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, గట్టు చిన్నోనిపల్లి ప్రాజెక్టు పరిశీలనకు వస్తున్నారు.

చిన్నోనిపల్లి రిజర్వాయరు పనులు నిలిపేయాలి

గట్టు ప్రాంతానికి ఏమాత్రం ఉపయోగపడి చిన్నోనిపల్లి రిజర్వాయరు పనులు నిలిపేయాలి. రైతుల భూములు రైతులకు అందజేయాలి. ముఖ్యంగా ఇక్కడి భూములు తీసుకొని మరో ప్రాంతానికి తీసుకెళ్తమంటే సరికాదు. భూములు కోల్పోయిన పేదలే ఎక్కువగా ఉన్నారు. వీరి భూములు వీరికి అందజేయాలి.

వెంకటస్వామి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గద్వాల

డబల్‌బెడ్‌రూమ్‌కు మోక్షమెప్పుడో ?

నవతెలంగాణ-బాలానగర్



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజల కోసం నిర్మించిన డబల్ బెడ్ రూములు పూర్తి అయ్యాయి. అయినప్పటికీ ఇప్పటికీ ఇండ్ల పంపిణీ చేయలేదని చుక్కంపేట గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం డబల్ బెడ్ రూమ్ నిరూప యోగంగా ఉన్నాయని గుర్తుచేశారు. మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల పరిధిలోని చుక్కంపేట గ్రామంలో డబల్ బెడ్ రూమ్‌లు నిర్మిం చారు. గ్రామంలో ఉన్న అర్హులను కూడా ఎంపిక చేసినట్లు తెలిసింది. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఓకే అంటే ప్రారంభం అవుతాయని గ్రామస్తులు తెలిపారు. లబ్ధిదారులు కూడా డబల్ బెడ్ రూములు ఎప్పుడిస్తారని ఎంతో ఆశాతో వేచి చూస్తున్నారు. దీనికి సహకరించిన దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమాన్యు రెడ్డికి పూర్తి సహాయ సహకారాలు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు.

పట్టాలున్న ప్రతి ఒకరికి డబల్ బెడ్ రూములివ్వాలి

- టీడబ్ల్యూజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్‌కుమార్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



సర్వేనెంబరు 523లో పట్టాలు ఉన్న ప్రతి లబ్ధిదారునికి డబల్‌బెడ్‌రూములు ఇవ్వాలని టీడబ్ల్యూజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వరరావు,మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఏండ్ల తరబడి జర్నలిజంలో పనిచేస్తూ...కనీసం ఉండటానికి ఇళ్లు లేని దయనీయ స్థితిలో ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న విలేకరులకు నిబంధనలు మినహాయించి ప్రతి ఒకరికి ఇండ్లు మంజూరు చేయాలని వారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలకంగా పనిచేసి రాష్ట్ర ఆవిష్కతను దిశ దశలా వెలుగెత్తి చాటిన పత్రికలను నేడు మరిచిపోవడం దారుణమన్నారు. కేసీఆర్ బహిరంగ సభలో జర్నలిస్టులకు ఇండ్లను ఇస్తామని చెప్పి మరసటి రోజు ఆ ఊసే ఎత్తడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అనేక రంగాలకు తాయిలాలు ఇస్తూ... విలేకరులను మరిచిపోతున్నారని మండి పడ్డారు.ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మహబూబ్‌నగర్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విలేకరుల కోసం వెంటనే కార్యాచరణ మొదలు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో రాబాయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపతామని ఆయన హెచ్చరించారు.

ఘనంగా డా. గన్నోజు శ్రీనివాసాచారి గ్రంథావిష్కరణ

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : భారత జాగృతి సౌజన్యంతో తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ మరియు తెలుగు సాహితీ వికాస వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ కవి డా. గన్నోజు శ్రీనివాసాచారి గారు రచించిన చిత్తరువు పద్యద్విశతిని జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది వల్లపు రెడ్డి మనోహర రెడ్డి పాలమూరు పట్టణంలోని వాగ్దేవి కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిత్వంపైననే గాక చిత్రకళ పైన అవగాహన యున్నవారే చిత్ర సందర్శన చేసి ఏయే విషయాలను ప్రకటించు చున్నాయో గ్రహించి పాఠక లోకమునకు అందించగలరన్నారు. ఇలా 216 వాట్సాప్ లో వచ్చిన చిత్రాలకు చిత్తరువు పద్యద్విశతిని గన్నోజు అందించారని అభినందించారు. జాతీయ కవి డా. పొద్దుటూరు ఎల్లారెడ్డి అధ్యక్షతన సభ ఆకట్టుకున్నది. అతిథులు ప్రసిద్ధకవి ముంజంపల్లి డా. వీరబ్రహ్మేంద్రాచార్యులు, ప్రముఖ విద్యావేత్త కే. లక్ష్మణ్ గౌడు , గ్రంథస్వీకర్త కపిలవాయి అశోక్ బాబు, భారత జాగృతి జిల్లా కన్వీనర్ డా. వై. వెంకటరామ్మూర్తి తదితరులు హాజరై రచయిత గన్నోజును అభినందిస్తూ ఉపన్యసించారు. బాస వేంకటేశ్వర్లుగారు సభను అలరిస్తూ రాగ యుక్తంగా చిత్తరువు ద్విశతి పద్యాలను చదువుతూ సభను ఆకట్టుకుంటూ గ్రంథ సమీక్ష చేశారు. హాజరైన కవులతో పాటు ఇతరులు గ్రంథ రచయిత డా. గన్నోజు శ్రీనివాసాచారి పద్మావతి దంపతులను ఘనంగా సన్మానించారు. కవులు వల్లభాపురం జనార్దన, దేవదానం, డి.రాములు, పులి జమున, మేకల అనురాధ, సత్యవతి, నందిగామ కిశోర్, చుక్కల రమేశ్, అంబుజ, పద్మావతి, మాడ పుష్పలత, జె. రాంచంద్రయ్య డి. పెంటయ్య, మురహరి గౌడ్ తదితర కవులు కళాకారులు,నిర్వాహకులు మహిళా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రావూరివనజ, జి.శాంతారెడ్డి ఉన్నారు.

డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రం ప్రారంభం



మహమ్మదాబాద్ : మండల కేంద్రంలోని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి , డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రాన్ని శుక్రవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. గతంలో ఎప్పుడు లేని విధంగా ఇబ్బంది కాకుండా మండలానికి రెండు మూడు డీసీఎంఎస్, రైతాగ్రోస్ లాంటి ఫర్టిలైజర్ షాపులు ప్రభుత్వం ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ కృపాకర్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పిఎం ఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ప్రోపరేటర్ అశోక్ గౌడ్, కో ఆప్షన్ నెంబర్ సలీం, జూలపల్లి సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ చెన్నయ్య, ధర్మ పురం బచ్చన్న రాజు గౌడ్, తిరుమల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

రాజాపూర్ : మండలం లోని తీర్మాలపూర్ గ్రామనికి చెందిన గుడ్ల చెన్నయ్య కూతురు శృతి వివాహానికి 10,000/- రూపాయలు యువ సేన సభ్యుల ద్వారా ఆర్థిక సహా యన్ని అందిం చిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, వార్డ్ సభ్యులు నర్సిములు, మలగళ్ల చంద్రయ్య, భాస్కర్, సత్యం, నర్సింహులు, రాజు, చెన్నయ్యనాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజాపూర్ : మండలంలోని బీబీనగర్ గ్రామ పంచాయతీలోని సేవ్య నాయక్ తండాకు చెందిన పాత్లావత్ చంద్రు నాయక్ కూతురు జ్యోతి వివాహానికి 10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించిన యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల యుత్ వింగ్ ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్, నాయకులు బాలు నాయక్, రవి రాథోడ్, వినోద్ నాయక్, రవి నాయక్, గ్రామస్తులు రామ్ సింగ్ నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

మంత్రి సహకారంతోనే నిధులు మంజూరు : ఎంపీపీ



నవతెలంగాణ -హన్వాడ : రాష్ట్ర మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సహకారంతో 25 లక్షల నిధులు మంజూ రయ్యాయని ఎంపీపీ బాలరాజ్ ఎంపీడీవో ధనుంజయ గౌడ్ వైస్ ఎంపీపీ లక్ష్మీ మోహన్ రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ రమణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో శుక్రవారం ఎంపీపీ బాలరాజ్ ఎంపీడీవో ధనుంజయ గౌడ్ వైస్ ఎంపీపీ లక్ష్మీ మోహన్ రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ రమణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కో ఆప్షన్ నెంబర్ మన టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులు ఉప సర్పంచ్ విజయసింహారెడ్డి, బెస్త యాదయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు కురుమూర్తి గౌడ్, విద్యా కమిటీ చైర్మన్ కాలే బాలయ్య,యాదయ్య, కేశవులు, కృష్ణయ్య, రామయ్య పాల్గొన్నారు

క్రమశిక్షణతో ఉత్తమ భవిష్యత్...

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

బాల బాలికలు క్రమశిక్షణతో కృషి చేస్తే ఉత్తమ భవిష్యత్తు ఉంటుందని సురక్ష పోలీస్ కళాబృందం సభ్యులు విద్యార్థులకు వివరించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ పట్టణం 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాత్మా గాంధీ రోడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో "సురక్ష పోలీసు కళాబృందం, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సంయుక్త సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ. జగన్నాథం, వారి సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి. అబ్దుల్ రబ్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కారం చేయని సమావేశాలెందుకు

- గద్వాల జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి వెంకటస్వామి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

సమస్యలను పరిష్కారం చేయని సమావేశాలెందుకుని గద్వాల సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నెలకు ఒకసారి జరిగే జడ్పీ సర్వసభ్య సమావేశంలో జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు జిల్లా స్థాయి అధికారులు సమస్యలపై చర్చించి వాటికి పరిష్కారం చూపించిన పరిస్థితి లేదన్నారు. కనీసం సమావేశాలకు కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు రాకపోవడం పట్ల ప్రజల సమస్యలపై వారికున్న చిత్తశుద్ధి అర్థమవు తుందన్నారు. వేసవి దృష్ట్యా గ్రామాలల్లో, పట్టణాలలో తాగునీటి సమస్య ఇప్పటికే ప్రారంభమైందన్నారు. కరెంటు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. కరెంటు సమస్యల వల్ల పంటలు ఎండి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ద్వారా నీరు వదలడం ప్రారం భించినా ఆర్డీఎస్ చివరి ఆయకట్టుకు నీరు అందడం లేద న్నారు. పప్పుశనగ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించేలా చూడాలన్నారు. అక్షరాస్యతలో వెనుకబాటుతనాన్ని రూపు మాపేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి ఎలాంటి చర్చ లేదని, జిల్లాలో నిరుద్యోగ యువతకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలకు గత మూడు సంవత్సరాలుగా సబ్సిడీ డబ్బులు ఇవ్వలేదని ఆరోపి ంచారు. సమస్యలన్నీ జిల్లాలో రాజ్య మేలుతుంటే అధికారులు ప్రజా ప్రతినిధులు మాత్రం సమీక్ష సమావేశాల కే పరిమితమవు తున్నారు తప్ప పరిష్కారం లభించడం లేదన్నారు. సమావేశాలల్లో సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చలు జరిగి పరిష్కారం చూపితే అధి కారుల పట్ల ప్రజా ప్రతినిధుల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని తమ సమస్యలు పరిష్కారం అవు తాయనే నమ్మకం కలుగుతుందని అన్నారు.జిల్లాలో నెలకొన్న సమస్యలపై చిత్తశుద్ధితో పరిష్కారానికి ప్రయత్నం చేయాలని కోరారు.

కోడేరు ఎస్ఐని వెంటన సస్పెండ్ చేయాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కోడేరు మండల సీపీఐ(ఎం) కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ పట్ల కోడేరు ఎస్సై నరేందర్ రెడ్డి అసభ్యకరంగా ప్రవర్తించి అవమానించిన ఎస్సై నరేందర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం పోరాడే సీపీఐ(ఎం) పార్టీ నాయకులు ప్రజా సమస్యలను తీసుకొని పోలీస్ స్టేషన్ కి వెళ్తే సమస్యను పరిష్కరించవలసిన ఎస్సై అవమానకరంగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. కోడేరు మండలంలోని నాగులపల్లి తండా భూమి విషయంలో పోలీస్ స్టేషన్ కి వెళ్తే సొంత పనులు ఉంటే రండి లేకపోతే ప్రజా సమస్యలు మీకెందుకు అని అవమానకరంగా మాట్లాడటం యూస్ లెస్ ఫెలో అని తిట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు అధికారులు మాత్రం ఫ్రెండ్లీ పోలీస్ అని పైనుంచి కింది వరకు ఆదేశాలిస్తూ కింది స్థాయిలో మాత్రం ఎస్సైలు పోలీసులు ప్రజల పట్ల ప్రజా ఉద్యమాల పట్ల ప్రజా సమస్యల కోసం పోరాడే సీపీఐ(ఎం) నాయకులు పట్ల అవమానకరంగా ప్రవర్తించడం పోలీసులకు తగదన్నారు. ఇప్పటికైనా నరసింహ పట్ల కోడేరు ఎస్సై నరేందర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే జిల్లా స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు శ్రీ ఆంజనేయులు, దేశ్యా నాయక్, ఆంజనేయులు, కొంపల్లి అశోక్, శివవర్మ పొదిల రామయ్య, బాలస్వామి, తారా సింగ్, అంతటి, కాశన్న, నాయకులు పాల్గొన్నారు.

భూమి ప్లాట్ల కోసం పంచాయతీ

- పోలీస్ బందోబస్తు నడుమ ప్లాట్ల చదును
- వారసులమని ఒకరు కొనుగోలు దారులం అని మరొకరు
- జడ్చర్ల లో హైడ్రామా

నవ తెలంగాణ- జడ్చర్ల

కష్టపడి రూపాయి రూపాయి కూడా పెట్టి ప్లాట్లు కొన్నామని 30 ఏళ్ల తర్వాత కోర్టులో కేసు గెలిస్తే వారసులమని, మరికొందరు వచ్చి భూమి మాది అని గొడవ చేస్తున్నారని శుక్రవారం పెద్ద మొత్తంలో బాధితులు ఆందోళన చేపట్టారు. బాధి





తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.... బాదేపల్లి పట్టణానికి చెందిన 16 మంది వ్యాపారులు 1989వ సంవత్సరంలో సర్వే నెంబర్ 18లో దాదాపు 24 ఎకరాల 37 గుంటలు భూమిని పట్టణానికి చెందిన కొందరు మైనార్టీలతో కొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 1990 సంవత్సరంలో 24 ఎకరాల భూమిని నాలా కన్వర్షన్ చేసి దాదాపు 600 ప్లాట్లను లబ్ధిదారులకు విక్రయించారు. తర్వాత కొందరు భూమి అమ్మిన వ్యక్తుల వారసులు న్యాయస్థానాలు నాశ్రయించగా 2020 సంవత్సరంలో భూమి కొన్నవారికి హక్కు వస్తుందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని తెలిపారు. అప్పట్లో ప్లాట్లు అమ్మిన వారికి అప్ప చెప్పేందుకు వెళ్లగా తిరిగి వారసులమని చెప్పుకునే కొందరు జూనియర్ సివిల్ కోర్టులో దావా వేసి స్టే తీసుకురావడంతో రెండేళ్ల కాలం పాటు న్యాయస్థానంలో కేసు నడవగా గత ఏడాది డిసెంబర్లో కేసు డిస్మిస్ చేస్తూ భూమి కొన్నవారికి హక్కులు కల్పించిందన్నారు. గత ఏడాది నుంచి ప్లాట్లు చదును చేసేందుకు వెళ్లగా కొందరు మహిళలు అక్కడ టెంట్లు వేసుకొని భూమి తమది అని ఇక్కడికి ఎవరు రావద్దని బెదిరింపులకు పాల్పడుతుండడంతో చేసేది లేక పోలీసులను ఆశ్రయించగా మూడు నెలల అనంతరం విచారణ చేసి ప్లాట్లు చదును చేసుకోమని చెప్పగా మళ్లీ గొడవలు సృష్టిస్తున్నారని అందుకే ప్లాట్ లో యజమానులు అందరూ కలిసి భూమి చదును చేస్తున్నట్లు పేర్కొన్నారు.

శాంతిభద్రతల కోసమే పోలీసుల మోహరింపు

పట్టణంలో సర్వేనెంబర్18లో భూమి యజమానులు ప్లాట్లు కొన్నవారు జేసీబీతో పనులు చేసుకుంటుంటే ఇక్కడే కొందరు వేసుకొని భూమి యజమానులం మేము అని గొడవలు పడుతున్నాడంతో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది.

ఎస్ఐ వెంకటేశ్వర్లు

'బొందల గడ్డ చదును చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ- బాలానగర్

బొందల గడ్డ చదును చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని చిన్నరేవల్లి గ్రామ స్తులు డిమాండ్ చేశారు. బాలానగర్ మండల పరిధిలోని చిన్న రేవెల్లి గ్రామానికి చెందిన కొందరు మధ్య దళారులు భూమి చదును చేస్తున్నట్లు, అక్కడ ఉన్న 100 సంవత్సరాల నాటి గోరీలను సదులు చేసి బావిలో పడిశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే అక్కడికి వెళ్లి చూశారు.శుక్రవారం అనంతరం బాలనగర్ తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు గతంలో బంజర ప్రభుత్వ భూమి అతనికి కొంత ఇనాం పట్టా ఇచ్చారని దాని అదును చూసుకొని అక్కడ ఉన్న భూమిని అంత సదును చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వ భూమి పట్ట భూమి ఎంక్వయిరీ చేసి విచారణ జరిపి వారి పైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

నిత్యానంద స్వామికి ఎమ్మెల్యే పూజ

గండీడ్ : మండలంలోని రంగారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి శ్రీ నిత్యానంద కూర్మాచల ప్రభువుల వారి 33వ పాదుకాపూజ మహోత్స వంలోపాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యు డు శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ పాలనను అంతం చేద్దాం'

నవతెలంగాణ- మిడ్జిల్

బీఆర్ఎస్ పాలను ప్రజల ఐక్యతతో అంతం చేద్దామని రాష్ట్రంలో ప్రజలు కోరుకునే పరిపాలన ఉండాలని, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్ అన్నారు. ప్రజా గోషా బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ మండలంలోని మున్ననూర్ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు . రాష్ట్ర పిలుపుమేరకే ప్రజాగోష బీజేపీ భరోస కార్యక్రమం ద్వారా గ్రామంలో ప్రజలతో మమేకమై చేయి, చేయి కలుపుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజలందరితో శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్లో ద్వారా ప్రజలను చైతన్యం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధికార ప్రతినిధి శక్తి కేంద్రం ఇంచార్జ్ వాసుదేవ్ బూతు అధ్యక్షులు బుర్ర రాము, లక్ష్మణ్, ఆంజనేయులు ,నాయకులు శేఖర్, నరసింహ, నరేష్ చారి,సత్తి గౌడ్, రామాంజనేయులు, శ్రీశైలం, చంద్రశేఖర్,సాదక్, శ్రీను, కృష్ణ ,బాబు, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

అటెండర్లు కాదు.. వీళ్ళు విద్యార్థులు

- పాఠశాలలో కుర్చీలు ,పరద బట్టలు మోసిన విద్యార్థులు



నవతెలంగాణ-జడ్చర్ల

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారిన సంఘటనలు ఉపాధ్యాయ దినోత్సవం రోజు చూస్తాం ...కానీ అటెండర్లుగా అవతారం ఎత్తి కుర్చీలు మోస్తూ 18 ఫీట్ల పైన ఉన్న రాడ్లపైకి ఎక్కి ప్రమాద భరితంగా ఉన్న పరదా బట్టలను తొలగించిన దృశ్యం శుక్రవారం బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శుక్రవారం పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించిన అనంతరం కొందరు విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ఉచితంగా కళ్ళజోడు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం అతిథులు వెళ్లిపోయిన తర్వాత ఉపాధ్యాయులు కొందరు విద్యార్థులను ఆపి స్టేజి పై వేసిన కుర్చీలను స్టేజికి కట్టిన పర్దాబట్టలను విప్పించి అక్కడి నుంచి తలపై పెట్టి మోపించిన సంఘటనలు అందరినీ దిగ్భ్రాంతి గురిచేసాయి. జిల్లాలోని అత్యంత ఎక్కువ విద్యార్థి సంఖ్య గల ప్రభుత్వ పాఠశాల అయిన బాలుర పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్యతో పాటు అటెండర్ ల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది. కానీ నిత్యం విద్యా బుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులే విద్యార్థుల చేత ఇలాంటి పనులు చేయించడం సమాజం తలదించుకునే విధంగా ఉందని కొందరు వాపోయారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పాఠశాల సిబ్బంది, విద్యార్థుల చేత కుర్చీలు మోపించి రాడ్లను పట్టుకుని పైకి ఎక్కించిన ఉపాధ్యాయులపై కూడా చర్యలు తీసుకోవాలని కొందరు కోరు తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ సంఘటనపై స్పందించాలని లేదంటే నిత్యం ఇలాగే జరుగుతుందని మేధావులు అంటున్నారు.



లక్ష్మీ ఆశయాలను కొనసాగిస్తాం : ఐద్వా



వనపర్తి : ప్రేమానురాగాలకు మారుపేరులా మారి ఉద్యమకారులకు అన్నం పెట్టిన సీనియర్ నాయకురాలు కే లక్ష్మీ ఆశయాలను కొనసాగిస్తామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ నగర్ కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో కే.లక్ష్మీ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐద్వా సీనియర్ నాయకురాలు సుగుణమ్మ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పూలతో నివాళులర్పించి మాట్లాడారు. వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం బొల్లారం గ్రామానికి చెందిన లక్ష్మీ కుటుంబం సీపీఎం చేపట్టిన ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించారన్నారు. లక్ష్మీ భర్త కృష్ణ ప్రసాద్ పార్టీలో ఉంటూ ప్రజాసంఘాలు ఉద్యమాల్లో పాలుపంచుకున్నారని పేర్కొన్నారు. ఆయన వెన్నంటే ఉంటూ లక్ష్మీ ఉద్యమాలలో పాల్గొన్నారని గుర్తుచేశారు. ఉద్యమ నాయకులు , కార్యకర్తలతో పాటు కుటుంబ సభ్యులను ప్రేమానురాగాలతో పలకరిస్తూ పదిమందికి అన్నం పెట్టారని చెప్పారు. ఎస్‌వీకే కేంద్రంలో కొన్ని ఏండ్ల పాటు ఎందరికో అమ్మలా మారి అన్నం పెట్టి అక్కున చేర్చుకున్న త్యాగశీలి లక్ష్మీ అని ఆమె సేవలను కొనియాడారు. ఆమె ఆశయాలను ఐద్వా కొనసాగిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, మమత, లావణ్య, జ్యోతి, బాలమ్మ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

రేపు సీపీఎం జిల్లా ప్లీనరీ సమావేశం

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా సీపీఎం కార్యాలయంలో జిల్లా ప్లీనరీ సమావేశం ఈ నెల ఆదివారం నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు , జాన్ వెస్లీ, సాగర్‌లు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రప్రభుత్వం తీసుకువస్తున్న, చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు నిరుద్యోగం, పేదరికం, ప్రజా జీవితాలపై మోపుతున్న ఆర్థిక భారాలకు వ్యతిరేకంగా చేపట్టబోయే కార్యక్రమాలపై జిల్లా వ్యాప్తంగా కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

మల్టీపర్పస్ విధానంతో వెట్టి చాకిరీ



వనపర్తి : మల్టీపర్పస్ విధానం తెచ్చి గ్రామపంచాయతీ కార్మికులతో వేటి చాకిరీ చేయిస్తున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండల రాజు పుట్ట ఆంజనేయులు అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ వనపర్తి జిల్లా విస్తృత స్థాయి సమావేశం గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చి కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్మికుడికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. క్యాటగిరిగా వేతనాలు పెంచి స్పెషల్ స్టేటస్ కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్మికుడికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. నెలనెలా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12 నుంచి జనగామ జిల్లా పాలకుర్తి నుంచి గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర పాదయాత్ర నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ పాదయాత్ర 28న ముగుస్తుందని, చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ చారి, జిల్లా ఉపాధ్యక్షులు, ఎండీ హనీఫ్, జిల్లా నాయకులు లక్ష్మయ్య, సాయికుమార్, ఖాదర్, పుల్లయ్య, నాగన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు .

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో



వనపర్తి డెస్క్ : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సీపీఎం మండల నాయకులు వెంకటేష్ ఆర్యన్, రమేష్‌అజయ్‌లు అన్నారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీ కేంద్ర బస్టాండ్ కూడలీలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై అనేక రకాలుగా భారాలు మోపుతూ నిత్యవసర ధరలు, డీజిల్, పెట్రోల్ , వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉండకుండా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రెండురోజులపాటు కార్యక్రమాలు నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, వెంకటేష్ రమేష్, సూరి ,అంజి వీరితో పాటు పలువురు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని పరమేశ్వరస్వామి రథోత్సవం గురువారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని వెంకటేశ్వర దేవాలయం నుంచి డబ్బువాయిద్యాలతో పల్లకీలో స్వామివారిని నందికోలు ప్రదర్శనతో పురవీధుల గుండా జాతర మైదానం వరకు ఊరే గించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీ(రథం)పై చేర్చారు. జాతర మైదానంలో రథోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పెద్దమొత్తం లో బాణసంచా కాల్చారు. భక్తులు ప్రతిఏటా మాదిరి ఈ సంవత్సరం కూడా జాతరను ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల భక్తులు చెరువులోని స్వామివారిని దర్శించుకొని మొక్కు బడులు చెల్లించుకున్నారు. ప్రస్తుతం చెరువులో నీరు ఉండటంతో భక్తులకు ఇబ్బంది కలగకుండా మట్టి రోడ్డు వేయించారు. ఆలయం చుట్టూ బొంగు కట్టెలతో ఏర్పాటు చేశారు. జాతరలో మిఠాయి దుకాణాలు, లేడీస్ కార్నర్, చిన్నపిల్లల ఆట వస్తువుల దుకాణాలు వెలిశాయి. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, విజయభాస్కర్‌రెడ్డి ,మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీని వాసులు , జెడ్పీటీసీ శివరంజని,మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, సింగల్ విండో చైర్మన్‌గాడి కృష్ణమూర్తి, జాతర కమిటీ కన్వీ నర్ రవికుమార్ యాదవ్, కౌన్సిలర్లు చెన్నయ్య, రామ కృష్ణ, పోషన్న, అశ్విని కుమార్, మహేశ్వరి , నాగలక్ష్మి, యాదమ్మ ,వైస్ ఎంపీపీ కోటేశ్వర్ , గడ్డ మీది శ్రీనివాసులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



చెర్ల పరమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో గంగా, గౌరి సమేతంగా స్వయంభు పరమేశ్వరస్వామిని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం జాతర మైదానం వద్ద ఉన్న స్వామివారి వ్రతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి,సింగల్ విండో చైర్మన్ గాడి కృష్ణమూర్తి ,మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్ ,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ,పట్టణ అధ్యక్షుడు జానకిరాములు, గడ్డమీద శ్రీనివాసులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తి మృతి

పెబ్బేరు : బైక్ అదుపుతప్పి కిందపడి వ్యక్తి మృతి చెందిన ఘటన పెబ్బేరు మండలంలోని గుమ్మడంతండా సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై జగదీశ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడం గ్రామానికి చెందిన ఎద్దుల వెంకటస్వామి (57) గుమ్మడం నుంచి టీవీఎస్ బైక్‌పై గుమ్మడం తండాలో ఓ వివాహ కార్యక్రమానికి వెళ్లారు. పెళ్లి ముగించుకొని గుమ్మడం వస్తుండగా కబీర్దాస్ తోట సమీపంలో అదుపు తప్పి బైక్ కింద పడింది.దీంతో ఎద్దుల వెంకటస్వామి తలకి బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ఎద్దుల వెంకటస్వామి భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సేవలు అస్తవ్యస్తం..

- ముప్పైపడకల ఆసుపత్రికి మోక్షమెప్పుడో..?
- వైద్యులు, సిబ్బంది కొరత
- కనీస సౌకర్యాలు కరువు
- ఇబ్బందుల్లో ప్రజలు

నవతెలంగాణ - ఆత్మకూరు

ప్రభుత్వ వైద్యశాలలో తగినంతగా వైద్యసిబ్బంది లేకపోవడంతో రోగులకు పూర్తిస్థాయిలు సేవలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు ఒకప్పుడు తాలూకా, మండలాలు, గ్రామాల నుంచి వైద్యసేవల నిమిత్తం ఇక్కడికి వచ్చి వైద్యసేవలు పొందేవారు. అయితే ఆసుపత్రి ఇటీవల వైద్య విధాన పరిషత్‌కు అనుసంధానం కావడంతో ఇంతవరకు వైద్యులను నియమించలేదు. దీంతో వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది.ఆసుపత్రిలో ప్రస్తుతం డిప్యూటేషన్‌పైనే వైద్యులు విధులు నిర్వహిస్తున్నట్లు పలువురు పేర్కొం టున్నారు. ఇటీవల 30 పడకల ఆసుపత్రి ప్రతిపాదనలు పంపినట్లు గతంలో ఇక్కడ పనిచేసిన వైద్యులు తెలిపారు. అయినా ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు రాకపోవ డంతో ఈ ప్రాంత ప్రజలు వైద్యసేవల నిమిత్తం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. వైద్యులు, సిబ్బంది ఆసుపత్రి వద్ద ఉండేందుకు వసతులు కరువ య్యాయి. ఇదివరకు వైద్యులు, సిబ్బందికి వసతి గృహాలు, క్వార్టర్స్ ఏర్పాటు చేసినప్పటికి ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో పడగొట్టారు. దీంతో డాక్టర్లకు ఓ గది ,నర్సులు, సిబ్బందికి ఓ గది మాత్రమే దిక్కయ్యింది. దీంతో వైద్య సిబ్బంది అవస్థలుపడే పరిస్థి తులు లేకపోలేదు. వనపర్తి, మహబూబ్ నగర్ నుంచి వైద్యులు రాకపోకలు కొనసాగిస్తున్నారని స్థానికులుపేర్కొంటున్నారు. దీంతో వైద్యుల కొరతతో పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందడంలేదనే విమర్శలు లేక పోలేదు. వైద్య సిబ్బందికి వసతి గృ హాలు నిర్మించాలని సిబ్బంది, ప్రజలు, కోరుతున్నారు. ప్రస్తుతం వైద్య విధాన పరిషత్ అనుసంధానంతో గుండె వైద్యులు, గైనకాలజిస్ట్ ,ప్రతి విభాగానికి ఒక వైద్యుడు వచ్చే అవకాశం ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. ఆసుపత్రికి అవసరమయ్యే వైద్యులు, సిబ్బందిని నియమిం చడంతో పాటు వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సూపరింటెండెంట్ వివరణ..

ఆసుపత్రి సేవల విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్‌కుమార్‌ను వివరణ కోరగా.. ప్రస్తుతం డిప్యూటేషన్‌పై వైద్యులు నిర్వహిస్తున్నాం. వైద్య విధాన పరిషత్ నుంచి వైద్యులు రావాల్సి ఉంది. ఒక్కో విభా గానికి ఒక వైద్యులు వస్తారు. ఇంకా కొంత సమయం పట్టవచ్చు. ప్రస్తుతం స్టాఫ్ నర్సులకు ఒకే గది ఉన్నది.



ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

నవతెలంగాణ - వనపర్తి



ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మునిసిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76 ప్రభుత్వ జీ.ఓ. ల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, పోడు భూములు, ఆయిల్ ఫామ్ సాగుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి సమీకృత జిల్లా ఐ డీఓసీ వీడియో సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ.ఎస్ శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పట్టాలు లేకుండా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది గ్రామకంఠం, శిఖం , వక్ఫ్, దేవాదాయ భూముల మొదలగు వివరాలను ప్రోఫార్మా 1 ప్రకారం సేకరించామని అన్నారు. సదరు భూమి క్రమబద్ధీకరణ చేసేందుకు గల అవకాశం, ప్రాతిపదిక, అనుసరించాల్సిన విధానంపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్‌లకు సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58, 59 ప్రకారం ప్రభుత్వ భూములు, గ్రామ కంఠం, ఆబాది తదితర కారణాల వల్ల హెూల్డ్ లో పెట్టిన దరఖాస్తులు మరోసారి పరిశీలించాలన్నారు. ప్రొఫార్మా 1 ప్రకారం సేకరించిన సమాచారం, సదరు దరఖాస్తులను సరిచూసుకోని నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు సీఎస్ అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 25 పని దినాలలో 51.86 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. జిల్లాలకు చేరే ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల పంపిణీ పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో వెంటనే నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా కంటి వెలుగు శిబిరాలను పర్యటించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వేసవి దృష్ట్యా క్యాంపుల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు. జిల్లాలో కంటివెలుగు అమలు సంబంధించి కలెక్టర్‌ల నుంచి ఫీడ్ బ్యాక్ తీసు కు న్నారు. రాష్ట్రంలో జీహెచ్ఎంసీ మిన హాయించి పట్టణాలలో నిర్మాణం పూర్తి చేసిన డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం మరో 21 వేల 787 లబ్ధిదా రులను ఎంపిక చేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్ లు ప్రత్యేక చొరవ తీసుకొని త్వరితగతిన లబ్దిదారులను ఎంపిక చేసి వివరాలు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ మరో వారం, పది రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు.ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58 ప్రకారం అర్హత సాధించిన దరఖాస్తుల పట్టా సర్టిఫికెట్ లను సిద్ధం చేసామని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు సమయం తీసుకొని వెంటనే పంపిణీకి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వు 59 ప్రకారం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు 59 క్రింద అర్హులుగా గుర్తించిన దరఖాస్తుదారుల నుంచి క్రమబద్ధీకరణ రుసుము విడతల వారీగా వసూలు చేయాలని సూచించారు. మొదటి విడత సేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. జీఓ 59 కింద రుసుము పూర్తి స్థాయిలో చెల్లించిన దాదాపు 1,450 దర ఖా స్తులు పట్టాలను స్థానిక ప్రజాప్రతి నిధుల సమక్షంలో పంపిణీ చేయాలన్నారు. జీఓ 59 కు సంబంధించి రుసుము మార్చి చివరి నాటికి పూర్తి స్థాయిలో చెల్లిం పులు సేకరించి పట్టాల పంపిణీ పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 76 క్రింద అధికారులు పెండింగ్ దరఖాస్తుల స్క్రూట్నీ 3 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. త్వరితగతిన రుసుము వసూలు చేసి మార్చి 20 నాటికి పట్టాల పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు. పోడు భూముల పంపిణీ సంబంధించి జిల్లా స్థాయి కమిటీ వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, జిల్లాలో ఆమోదించిన పోడు పట్టా వివరాలను డౌన్ లోడ్ చేసి ఒకసారి సరి చూసుకోని పట్టా పాస్‌పుస్తకాలు ముద్రణ చేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు కింద ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన భూములలో వెంటనే ఆయిల్ పామ్ మొక్కలు నాటాలని, సంబంధిత భూముల డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎస్ అన్నారు. తెలంగాణకు హరితహారం క్రింద వచ్చే సీజన్ లో నాటే మొక్కలు స్థానికంగా నర్సరీ నుంచి సిద్ధం చేసుకోవాలని,దీనికి సంబంధించి అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ వేణుగో పాల్,ఆర్డీవో పద్మావతి, డీఎఫ్ఓ రామకృష్ణ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి రవిశంకర్ , డీటీడీవో శ్రీనివాస్, ఏవో సుధాకర్ రెడ్డి, ఆర్‌అండ్ బీ ఈ ఈ దిస్య నాయక్ , జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, ఏవో రాజేంద్ర గౌడ్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్సింహారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌ను పరిశీలించిన డిపో మేనేజర్



వనపర్తి డెస్క్ : వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ పరమేశ్వరితో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణంగౌడ్, వైస్‌చైర్మన్ జీఎస్ గోపి, మున్సిపల్ కమిషనర్ ఖాజాలు శుక్రవారం అమరచింత బస్టాండ్‌ను పరిశీ లిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అమరచింతకు వనపర్తి డిపో బ స్సులు రాకపోవడంతో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే ఆదేశాల మే రకు.. డిపో మేనేజర్ అమరచింత బస్టాండ్‌ను సందర్శించడం జరిగిం ద న్నారు. ఎంతో కాలంగా వనపర్తి డిపో బస్సులు అమరచింత మీదుగా నడవక పోవడంతో వ్యాపారస్తు, విద్యార్థులు అనేక ఇబ్బందులకుగురవుతున్నారని, బస్టాండ్‌లో మరుగుదొడ్ల విషయమై ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అమరచింత ప్రజల కోరిక మేరకు తక్షణమే వనపర్తి డిపో నుంచి నేరుగా బస్సుల సౌకర్యాన్ని కల్పిస్తామని, బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్లు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

వీధి కుక్కలపట్ల జాగ్రత్త వహించాలి

కొత్తకోట : వీధి కుక్కల పట్ల జాగ్రత్త వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్ సూచించారు. శుక్రవారం కొత్తకోట బాలుర హైస్కూల్లో వీధి కుక్కలపై అవగాహన కల్పించారు. ఇటీవల హైదరాబాదులో నాలుగు సంవత్సరాల చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేసి ప్రాణాలు తీశాయని అన్నారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ ఆదేశాల మేరకు విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇటీవల కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని అన్ని వార్డులలో 400 కుక్కలను పట్టుకొని శ్రీశైలం అడవులకు తరలిం చామని గుర్తు చేశారు. పట్టణంలో పిచ్చి కుక్కలు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. మున్సిపల్ నిధుల ద్వారా 2,5వ వార్డులో జరుగుతున్న మురికి కాలువ పనులను పరిశీలించారు. పాత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న మన బస్తి.. మన బడి కార్యక్రమం కింద కోటి రూపాయలతో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, వెటర్నరీ డాక్టర్ విజయకుమార్, పంచాయతీ రాజ్ ఏఈ షబ్బీర్ అహ్మద్, హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గోపాల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బాబు రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు నారాయణమ్మ , వెంకట్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి ,ఖాజామైనోద్దీన్,హెూటల్ రాములు యాదవ్, ఎరుకలి తిరుపతయ్య, సంధ్య , మన్యం యాదవ్, కో ఆప్షన్ సభ్యులు సుజాత అద్వాని శ్రీను, బీఆర్ఎస్ నాయ కులు వినోద్‌సాగర్, మైనారిటీ పట్టణ ప్రచారకార్యదర్శి జహీర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన..

వనపర్తి డెస్క్ : కుక్కల బెడదపై అమరచింత పురపాలక కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, వైస్ చైర్మన్ జి ఎస్ గోపి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజాలు అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని డీఎంఆర్ఎం పాఠశాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్ట ణంలో విచ్చలవిడిగా కుక్కలు తిరుగుతూ చిన్నారులు, ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. ఈ విషయంపై డీఎంఆర్ఎం దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఊర కుక్కల బెడద నుంచి కాపాడుకొనుటకు తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మీకంగా పోలీస్‌స్టేషన్ తనిఖీ



పెబ్బేర్ : పెబ్బేరు పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ రక్షిత కె.మూర్తి పెబ్బేరు పోలీస్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను ఎస్సై జగదీశ్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈఏడాది నమోదైన కేసులు ఇంతవరకు ఎంతమంది అరెస్ట్ అయ్యారు తదితర వివరాలతో పాటు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్టేషన్లో నమోదైన కేసుల విచారణ వేగవంతం చేయాలన్నారు. విచారణ పకడ్బందీగా పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్షలు పడేలా విధులు నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. బాధితుల సమస్యలపై వెంటనే స్పందించి విచారణ చేపట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా పోలీస్టేషన్లో 5వర్టికల్స్ అమలు తీరును పరిశీలించారు. వర్టికల్స్ అధికారులు, సిబ్బంది వర్టికల్స్ వారీగా అధికారులు సిబ్బంది తమ విధులను బాధ్యతగా విధులు నిర్వహిస్తూ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. తనిఖీల్లో కొత్తకోట సీఐ, శ్రీనివాసు రెడ్డి ఉన్నారు.

గాంధీచౌక్‌లో టీ ప్యాలెస్ ప్రారంభం



వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో నూతనంగా ఏర్పాటుచేసిన టీ ప్యాలెస్ ను వనపర్తి టౌన్ రెండవ ఎస్ ఐ రాము శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాము మాట్లాడుతూ సమాజంలో యువత ఉపాధిని పొందడానికి అనేక మార్గాలు ఉన్నాయన్నారు. ఇంటి నుంచి బయటికి వచ్చిన ప్రతి ఒక్కరూ టీలు తాగడం అలవాటు అయిందన్నారు. టీ తాగడం వల్ల మైండ్ రిలాక్సేషన్ ఉంటుం దన్నారు. పట్టణాల్లో విరివిగా టీ పాయింట్లు వెలుస్తున్నాయని దానివల్ల ఎంతోమందికి ఉపాధి కూడా లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ ప్యాలెస్ ప్రొప్రైటర్ కురుమూర్తి, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ పట్టణ కార్యదర్శి ఖాదర్ షా, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల విడుదల



వనపర్తి డెస్క్ : అమరచింత రాజావళి దర్గా ఉర్సుకు సంబంధించి రాజావళి దర్గా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. వచ్చే నెల 10 , 11, 12 తేదీలలో అమరచింత పురపాలక కేంద్రంలోని మహిమాన్విత్వా హజ్రత్ సయ్యద్ షా రాజావళి దర్గా 412వ ఉర్సు ఉత్సవాల గోడ పత్రికను నమాజ్ అనంతరం జామియా మజీద్ కమిటీ , రాజావళి దర్గా కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. వచ్చే నెల 10న వెండి దర్గాతో గంధోత్సవం,11న చాదర్‌తో ఊరేగింపు నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. హైదరాబాద్ వారిచే ఖవాలి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.12న కత్మేకురాన్ ఫతేహా, రాత్రికి ఖవాలీ నిర్వహిస్తున్నట్లు వివరించారు. కులమతాలకు అతీతంగా భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఆల్ ఇండియా సూపర్ స్టార్ మహేష్ బాబు సంఘ అధ్యక్షులు ఖాదర్ గోరి హాజరుకానున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
శనివారం 25 ఫిబ్రవరి 2023

దాతలకు సన్మానం



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

శ్రీ మలాలమ్మ ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలు కుప్పిరెడ్డిశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ సునిత దంపతులను సన్మానించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పారసాని రమాకాంత్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ మలాల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి అడిగిన వెంటనే తమవంతు సహాయ సహకారాలు అందించిన కౌన్సిలర్ సునిత శ్రీనివాస్‌రెడ్డి దంపతులచే అమ్మవారికి అభిషేకంచేయించి, పూజ, నైవేద్యాలతోపాటు అమ్మవారిచిత్రపటం, క్యాలెండర్ ఇచ్చినట్లు తెలిపారు. మేదరుల కులదేవత ఆలయ నిర్మాణానికి ధాతలు స్పందించి ముందుకు వచ్చి సహాయ సహకారాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి శేఖర్, కోశాధికారి ఈశ్వరయ్య, మహిళా కమిటీ మంజుల, మాధవి, పావని తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు మద్దతుగా బయలుదేరిన పంచాయతీ కార్మికులు



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తూ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలమడుగు భాస్కర్ చేపట్టిన పాదయాత్ర పాలమడుగు నుంచి పట్నంవరకు జరుగుతుందని దీనకి మద్దతుగా పెద్దకొత్తపల్లి నుంచి మండల సీఐటీయూ కన్వీనర్, గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులందరూ పాదయాత్రకు మద్దతుగా బయలుదేరారు. బయలుదేరిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, మండల కో-శాధికారి మద్దిలేటి, కలుమూరి మైసమ్మ, ఎల్లమ్మ చెన్నమ్మ, గౌరమ్మ, సఖినాబీ, రవి, వెంకటయ్య, రవీందర్, రాఘవేందర్ తదితరుల ఉన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

- కొల్లాపూర్ ఆర్డీవో హనుమాన్ నాయక్



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న పెండింగ్ పనులను త్వరగా కట్టిన పూర్తి చేయాలని కొల్లాపూర్ ఆర్డీవో హనుమాన్ నాయక్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ఫైళ్లను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధరణిలో ఉండే ఫైళ్లు, ప్రతి సోమవారం వచ్చే ఫిర్యాదులను తదితర పెండింగ్ పనులను ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తిచేసి రైతులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ శివన్న గౌడ్ తదిత సిబ్బంది ఉన్నారు.

28న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి



నవతెలంగాణ -తాడూర్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం 28 న చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని జిల్లా కోశాధికారి జి అశోక్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో వాల్‌పోస్టల్ విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారని వారి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను మల్టీపర్పస్ కార్మికులుగా చూపిస్తూ పనిభారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు సుబ్బయ్య, బాలయ్య, దోరజంగయ్య, బాలమ్మ, బాలేశ్వరమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ ఉన్నత పాఠశాల పరిశీలన



నవతెలంగాణ- తాడూర్

తాడూరు మండల కేంద్రంలోని నూతనంగా ఎంజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న జెడ్పీ హైస్కూల్ ను బీఆర్ఎస్ మండల అధ్యక్షు డు యారా రమేష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని వసతులతో పాటు చక్కటి విద్యను అందించడమే ముఖ్య ఉద్దేశంతో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సొంత నిధులతో తన ట్రస్టు ద్వారా మండల కేంద్రంలో బిల్డింగ్ను నిర్మించడం హర్షణీయమన్నారు. పేద విద్యార్థులను బాగు చేయడం కోసమే నూతన ఆలోచన విధానంతో బిల్డింగ్ నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. అకాడమిక్ ఇయర్ లో నూతన భవనం ప్రారంభం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ ఉపేందర్, బీఆర్ఎస్ నాయకులు అనుపటి శ్రీను , చింత కురుమూర్తి ప్రసాద్ మహేందర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఇద్దరు మహిళా ఉపాధ్యాయుల ఎంపిక

నవ తెలంగాణ -కందనూలు

జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28న పురస్కరించుకొని దేశ స్వాలంబనకోసం శాస్త్రీయ సంస్కృతిని ప్రోత్సహించుట అనే అంశంపై జిల్లా నుంచి రాష్ట్రస్థాయిసైన్స్ సెమినార్కు పత్రాలు ఆన్లైన్లో సమర్పించారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు సైన్స్ ప్రాధాన్యత, దేశపురోగతిలో సైన్స్ పాత్ర తదితర అంశాలను సెమినార్ పత్రాలలో వివరించారు. అందులో నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముష్టిపల్లిలో పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయురాలు శైలజ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడేరులో పనిచేస్తున్న శోభారాణి సైన్స్ ఉపాధ్యాయురాలు రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్కు ఎంపికైయ్యారు. వారిని డీఈవో గోవిందరాజులు అభినందించారు.

కంటి వెలుగు సక్రమంగా నిర్వహించాలి

- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సుధాకర్ లాల్



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని.. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చూడాలని మండల వైద్య సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సుధాకర్‌లాల్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో క్యాంపు మెడికల్ ఆఫీసర్ అభిలాష్, క్లస్టర్ అధికారి నటరాజ్, వైద్య సిబ్బంది ప్రసాద్, యుగేందర్ సింగ్, మంజుల, పద్మ, ఆశా కార్యకర్తలు నర్మద పాల్గొన్నారు.

లబ్ధిదారుల వివరాల నమోదును వేగవంతం చేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి



నవ తెలంగాణ -కందనూలు

మున్సిపాలిటీ పరిధిలోని ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి వారి వివరాలు కేంద్ర ప్రభుత్వ ఆన్లైన్ పోర్టల్‌లో నమోదును వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పీఎంఏవై, కంటివెలుగు, పోడుపట్టాలు, ఆయిల్‌పాం సాగు, యాసంగి వరికొనుగోలు, తెలంగాణాకు హరితహారంపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఆవాస్ యోజనకింద నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇళ్లకు లబ్ధిదారులను గుర్తించి కేంద్రప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేయాలని సూ చించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటవెలుగు కార్యక్రమం విజయవంతంగా జరుగుతున్నాయని, అన్ని జిల్లాలో బాగా జరుగుతున్నందుకు అభినందనలు తెలిపారు. ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలు ఆన్లైన్ లో నమోదుచేసిన విధంగా తయారుచేసి ఆయా జిల్లాలకు పంపిస్తున్నామని, ఎవరి అద్దాలు వారికే ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్వాలిటీ కంట్రోల్ టీంలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ మౌళిక సదుపాయాల విషయంలో రాజీపడకుండా చూసుకోవాలన్నారు. పోడు పట్టాల జారీ విషయంలో మాట్లాడుతూ అర్హులైన వారి పట్టాపాస్ బుక్‌కోసం అన్ని పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి పాస్‌పుస్తకాల ముద్రణకు చర్యలు తీసుకోవాలని సూ చించారు. అర్హులైన వారికీ ప్రభుత్వం ఎప్పుడు చెప్పిన వితరణ చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. వచ్చే హరితహారంలో ఏ గ్రామ పంచాయతికి సంబంధించి ఆ గ్రామ పంచాయతీ నర్సరీల నుంచి మొక్కలు తీసుకునే విధంగా చర్యలు తీసు కోవాలన్నారు. వాచ్ అండ్ వార్డులను నియమించి నాటిన ప్రతి మొక్కల బతికిం చుకోవాలని సూచించారు. నర్సరీల్లో మొక్కలు బాగా పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ఎవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు పొడవైనవి ఉండేవి ధంగా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో కంటివెలుగు కార్యక్రమం విజయవంతంగా నడుస్తున్నాయని తెలిపారు. జిల్లాకు ఇప్పటివరకు వచ్చిన ప్రిస్క్రిప్షన్ అద్దాలు ఎవరి అద్దాలు వారికే ఇవ్వడం జరుగుతుందన్నారు. జీవో 58, 59 ద్వారా ప్రభు త్వ భూమిని ఆక్రమించి ఇళ్లు కట్టుకున్న అర్హులకు పట్టాసర్టిఫికెట్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన డబుల్‌బెడ్రూం ఇళ్ల ఎంపిక, నమోదు కార్యక్రమం ఎమ్మెల్సీ ఎన్నికల కొడు అమలులో ఉన్న కారణంగా చేయడం లేదని ఎన్నికల కోడ్ పూర్తి కాగానే ప్రక్రియ పూర్తిచేస్తామన్నారు. ఫాం ఆయిల్‌సాగు విషయంలో నాగర్ కర్నూల్ జిల్లాకు మూడువేల ఎకరాల్లో సాగుచేసేందుకు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 2511 ఎకరాల్లో సాగుచేయడం జరుగిందని, మిగిలిన 489 ఎకరాలు నిర్దిత సమయంలోగా లక్ష్యం పూర్తిచేయడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదనపు కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ రెవెన్యూ మోతిలాల్, డీఎఫ్‌వో రోహిత్ గోపిడి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మొండి బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం తగదు

- డీఆర్డీవో నర్సింగ రావు



నవతెలంగాణ - కందనూలు

స్త్రీ నిధి బకాయిల వసూళ్లపై నిర్లక్ష్యం తగదని డీఆర్డీ ఓ నర్సింగరావు క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు . శుక్రవారం ప్రజావాణి సమావేశ మందిరంలో కల్వకుర్తి క్లస్టర్ స్థాయి లో అధిక బకాయి లు కలిగిన గ్రామసంఘాల సిబ్బందికి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖ పరంగా చర్యలు ఉంటాయని , వచ్చే నెల 10వ తారీకు లోపు స్త్రీ నిధి ఎన్పీఏ తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, వాటి వివరాలను డీఆర్డీఏ కార్యాలయంలో సమర్పించాలని స్త్రీనిధి మహిళల బ్యాంకు అని , మహిళా సంఘాల సభ్యులు అధిక వడ్డీలకు రుణాలు తీసుకుని ఇబ్బందులకు గురికాకూడదనే ఉద్దేశ్యంతో స్త్రీనిధిని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కొందరు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా లక్ష్యానికి ఆటంకం ఏర్పడుతుందని ఇలాంటి వారి విషయంలో కఠినంగా ఉంటామని అన్నారు. ఇకనుంచి గ్రామ సంఘాలలో స్త్రీ నిధి బకాయిలు ఉన్న సంఘాలకు బ్యాంకు లింకేజీ , ఇతర రుణ పథకాలను నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు .ఈ విషయాన్ని గ్రామ స్థాయిలలో పూర్తి అవగాహన కల్పించే బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిదే అని అన్నారు. పీఎం ఎఫ్ఎంఈ పథకం ద్వారా మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల గ్రౌండింగ్ ను వేగవంతం చేయాలని సూచించారు.

మహిళలకు అందుబాటులో షీ టీం

- జి వెంకటయ్య షీ టీం మెంబర్

నవతెలంగాణ -కందనూలు

ప్రభుత్వ ఉన్నత పాఠశాల సాయిన్ పల్లిలో శుక్రవారం షీ టీం అవగాహన సదస్సులో షీ టీం మెంబెర్ జీ వెంకటయ్య మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న షీ టీం బృందం ప్రభుత్వ కళాశాలలో/ పాఠశాలల్లో/ తెలంగాణ మోడల్ స్కూల్ లలో/ రెసిడెన్షియల్ స్కూల్ /కేజీబీవీ స్కూళ్లలో/ విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, షీ టీం లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేధింపులకు గురవుతున్న బాలికలు, మహిళలు షీ టీమ్స్‌ను వినియోగించుకోవాలన్నారు. మహిళలు , బాలికలు నిర్భయంగా ముందుకు వచ్చి వేధింపుల నుంచి బయటపడాలన్నారు. ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. వేధింపులకు గురయితే వెంటనే షీ టీం నెంబర్ 8712657676 కు లేదా100 నంబర్ కి ఫోన్ చేసి మీ సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న చైల్డ్ లైన్ సభ్యులు అరుణ, శ్రీజ పిల్లల రక్షణ సంరక్షణ గురించి వివరించారు. గ్రామాలలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగిన, అనాథలు, భిక్షాటన చేస్తున్న చిన్నారులను చూసిన 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి తెలపాలని సూచించారు. 1098 కి ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అవంతి , ఇన్చార్జ్ హెడ్మాస్టర్ సురేష్ బాబు , బ్లూ కోర్ట్ పీసీ నర్సింలు బిజినపల్లి తదితరులు పాల్గొన్నారు.



గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ





నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని గొరిట, గుమ్మకొండ, బుద్ధసముద్రం గ్రామాల్లో పశు వైద్యాధికారి ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో ఉన్న మందల వద్దకు నేరుగా వెళ్లి 7319 గొర్రెలు, 555 మేకలకు నటల నివారణ మందులను తాపించినట్లు పశు వైద్యాధికారి శ్రావణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు రాణమ్మ, సత్యం, కాపరులు, పశువైద్య సిబ్బంది శ్రీనివాసులు, నరేష్, తిరుపతి స్వామి, మన్మధచారి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండలంలోని గొర్రెల, మేకల కాపరులు సీజన్లో వచ్చే వ్యాధులను గుర్తించి గ్రామాలకు వచ్చే పశు వైద్యసిబ్బందికి సహకరించి నట్టల నివారణ మందులను వేయించాలని రైతులకు మండల పశువైద్య అధికారి మధు సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలోని గొర్రెలు, మేకలకు ఉచిత నట్టాల నివారణ మందులను వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సలీం, వేమారెడ్డి, కర్ణాకర్, గోపాలమిత్ర, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపు

నవ తెలంగాణ- కందనూలు

భారతదేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదిఏళ్లు గడుస్తున్నా పేదలకు అనుకూలమైన సంక్షేమ పథకాలను అమలు చేయకుండా బడా పెట్టుబడిదారులకు కార్పొరేట్ పరిశ్రమలకు దోచిపెడుతున్నారని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో పార్టీ జిల్లావిస్తృతస్థాయి సమావేశం కామ్రేడ్ ఆర్ శ్రీనివాస అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లా డుతూ.. నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమ పథకాలను రోజురోజుకు విస్మరిస్తూ పెట్టుబడిదారులను కార్పొరేట్ పారిశ్రమలను ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈ దేశంలో ధనవంతులు ఇతర దేశాలలో దోచిపెట్టిన నల్లధనాన్ని తీసుకొస్తానని చెప్పి తొమ్మిదేళ్లు కావస్తున్న అట్టి విషయాన్ని మర్చిపోయి తిరిగి 14 లక్షల కోట్లు రాయితీ బడా పెట్టుబడిదారులకు ఇవ్వడం సిగ్గుచేటని వారు అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్ట పరచాల్సినటువంటి మోదీ గతబడ్జెట్ కంటే ఈ బడ్జెట్లో ఇంకా తగ్గిస్తూ నిధులు కేటాయించడం దుర్మార్గమన్నారు. 60 లక్షల కోట్లు కేటాయిస్తే ఉద్యోగ ఉపాధి ఏ రకంగా సాధ్యమవుతుందన్నారు. రూ.2 లక్షలకోట్లు ఉపాధిహామీకి నిధులు బడ్జెట్ కేటాయిస్తే ఈ దేశంలో అందరికీ ఉపాధి అవకాశాలు ఉండేదని వారు గుర్తు చేశారు. మార్చి, ఏప్రిల్ నెలలో జరిగే క్యాంపియన్ విజయవంతం చేయాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బస్సుయాత్రలు జరుగుతాయని గ్రామ, గ్రామాన బీజేపీ విధానాలను ఎండగడుతూ ప్రచారం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు మాట్లాడుతూ... జిల్లా పరిస్థితులు భవిష్యత్ కర్తవ్యాలను అన్ని మండల కేంద్రాల్లో అమలు చేస్తూ పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పర్వతాలు, పార్టీ కార్యదర్శి వర్గసభ్యులు బి ఆంజనేయులు, సి. ఆంజనేయులు, ఎల్ దేశ్యానాయక్, జిల్లా కమిటీ సభ్యులు శంకర్‌నాయక్ నిర్మల, అశోక్, శివవర్మ, నరసింహ, మల్లేష్, బాలస్వామి, అంతటి కాశన్న పొదిలి రామయ్య, దశరథం తదితరులు పాల్గొన్నారు.



డీఈవో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ- కోడేరు

మండలంలోని శుక్రవారం జెడ్పిహెచ్ఎస్, యూపీఎస్ పసుపుల, యూపీఎస్ మైలారం, పీఎస్ దుర్గదీన్ని, మైలారం పాఠశాలలు అలాగే కేజీబీవీ పాఠశాలలను డీఈవో గోవిందరాజులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మన ఊరు -మన బడి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. మనఊరు -మనబడిలో వచ్చిన ఫర్నిచర్‌లను పరిశీలిచారు. పదోతరగతి విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. స్పెషల్ క్లాస్, స్నాక్స్, గురించి పిల్లలను అడిగి తెలుసున్నారు. టైమ్ టేబుల్ ప్రకారం చదవాలని అందరు ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో కృత్యాధార పద్దతిలో బోధించాలన్నారు. శుక్రవారం మధ్యాహ్నం డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల మనఊరు-మనబడికింద మంజూరై ప్రారం భోత్సవం చేసుకున్న ఈ పాఠశాలలో మౌళిక సదుపాయాలు సమకురాయ లేదా విద్యాబోధన ఎలా జరుగుతుందో పరిశీలించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఎలాంటి విద్యాబోధన చేస్తున్నారు, ఎంతమంది విద్యార్థులకు చదవడం, రాయడం, గుణింతాలు వస్తాయని అడిగారు. పిల్లలతో పుస్తకం చదివించారు. ఎఫ్ఎల్ఎన్ రికార్డు పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆదేశించారు. ప్రతినెలా మూడవ శనివారం నిర్వహించే పేరెంట్స్ మీటింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించి తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు. డీఈవోతోపాటు ఏఎంఈవో వెంకటయ్య శ్రీకాంత్, నాగేంద్రం తదితరులు ఉన్నారు.

మహిళలకు కుట్లు, అల్లికలపై అవగాహన



నవ తెలంగాణ -బిజినేపల్లి

మహిళలు స్వయం ఉపాధి కల్పించుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదుగుతారని రావేప్ విద్యార్థినులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో మహిళలకు కుట్లు, అల్లికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలకు కుట్లు అల్లికలపై శిక్షణ కల్పించారు. కుట్లు అల్లికలలో శిక్షణపొందిన మహిళలు తాము ఆర్థికంగా ఎదగడంతోపాటు ఇతరులకు అల్లిక లు, కుట్లు నేర్పించి ఇతరులు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం ఉపాధి కల్పిం చేందుకు తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావేప్ విద్యార్థినులు శిరీష, అనూష, శివాని, రామాంజలి, రుచిత, మౌనిక, భూమిక, సాయిప్రసన్న, రమాదేవి తదితరులు ఉన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



నవతెలంగాణ- కోడేరు

బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడులల్లో చేర్పించాలని శ్రామిక వికాస కేంద్రం మండల కో-ఆర్డినేటర్ విజయమ్మ అన్నారు. శుక్రవారం శ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని మైలారంలో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గడపగడపను సందర్శించి వారికి విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రభుత్వం మనఊరు- మన బడి కార్యక్రమం చెపట్టి అన్ని మౌలిక వసతులను సమకూరుస్తుందని అన్నారు. అలాగే శ్రామిక వికాసం కేంద్రం ఉన్నత పాఠశాలను దత్తత తీసుకొని డిజిటల్ ఎడ్యూకేషన్ వైపు పిల్లలను ఎదిగించాలనే సదుద్దేశంతో పాఠశాలకు సైన్స్ ల్యాబ్‌కు సంబంధించిన మెటీరియల్‌ను సమకూర్చి వారికి శిక్షణ ఇస్తున్నామన్నారు. మీరందరూ గమనించి పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వరలక్ష్మి, శ్యా మల, నిర్మల స్టెమ్ టీచర్స్ ప్రవీణ్ గౌడ్, పురుషోత్తం, ఎస్ఎంసి ఛైర్మన్ రామకృష్ణ, ఎస్ వి కె కమ్యూనిటీ ఆర్గనైజర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే టీఎస్‌యూటీఎఫ్ ఎజెండా

- జిల్లా ప్రధాన కార్యదర్శి డా.యం.శ్రీధర్ శర్మ



కందనూలు: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ సంక్షేమమే టీఎస్ యూటీఎఫ్ ప్రధాన ఎజెండా అని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.ఎం.శ్రీధర్ శర్మ తెలిపారు. శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ తాడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో వివిధ విద్యాసంస్థలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డా.ఎం.శ్రీధర్ శర్మ మాట్లాడుతూ మార్చి 13న జరుగనున్న మహబూబ్ నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న టీఎస్ యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని అధిక మెజారిటీ తో గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పీ.మాణిక్ రెడ్డి 40 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు , విద్యారంగ సంక్షేమం కోసంపాటుపడుతున్న విద్యారంగంపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి అని అన్నారు. అట్టి వ్యక్తి శాసన మండలికి ఎమ్మెల్సీగా ఎన్నికైతే మరిన్ని సమస్యల పరిష్కారం జరు గుతుందన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించిన సీపీఎస్ అమలుకు కారణమైన పీఎఫ్ఆర్డీయే చట్టాన్ని కేంద్రం రద్దు చేసే వరకు టీఎస్ యూటీఎఫ్ ఉద్యమం నిర్వహిస్తుందన్నారు. విద్యను ప్రైవేటు, కార్పోరేటు పరం చేసేలా ఉన్న నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసి రాజ్యాంగ విలువలు ప్రతిబింబించే ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పండిత్ పీఈటీల అప్గ్రేడేషన్, కోర్టుల్లో ఉన్న వివిధ అంశాలపై జోక్యం చేసుకుని త్వరగా పదోన్నతులు బదిలీల ప్రక్రియ పూర్తయేలా చొరవ చూపాలన్నారు. ఎన్నికల ప్రచారంలో టీఎస్ యూటీఎఫ్ తాడూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.కురుమయ్య, డీ.శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

బస్సు నడపాలని ధర్నా..



నవతెలంగాణ -నర్వ

ఆత్మకూర్ నుంచి వాయా నర్వ, రాయికోడ్ గ్రామాలకు ఆర్టీసీ బస్సును నడిపించాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి కే రాఘవ, పేట జిల్లా అధ్యక్షుడు మహేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని యాంకిలో విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ.. గతంలో మాదిరిగానే ఆత్మకూర్ నుంచి వాయా నర్వ, రాయికోడ్ గ్రామాలకు బస్సును నడిపించాలని డిమాండ్ చేశారు. బస్సు సర్వీసులు లేక చాలామంది విద్యార్థులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాలకు కళాశాలకు పోయే విద్యార్థులు ఆర్టీసీ బస్సులు లేక చదువులకు దూరమవుతున్నారని అన్నారు. గత ఆరు నెలలనుంచి ఇదే పరిస్థితి కొనసాగుతుందని, ఆర్టీసీ బస్ డిపో అధికారులకు ఈ సమస్యలు తెలిసినప్పటికీ ఏమాత్రం స్పందించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా తక్షణమే వనపర్తి ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి ఆత్మకూర్ టు నర్వ, రాయికోడ్‌కు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు, ప్రజలతోకలిసి పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రమేష్, రాఘవేంద్ర, జ్యోతి, మల్లేశ్వరి, అరుణ్, ఉమా, కావేరి, అమూల్య, ఉప సర్పంచ్ ప్రతాప్ పాల్గొన్నారు.

బాధితులకు ఎల్‌వోసీ అందజేత



నవతెలంగాణ -గట్టు

మండలంలోని బింగిదొడ్డి తండా గ్రామానికి చెందిన శిరీష్ కల్యాణ్ నాయక్‌కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. లక్షా 25వేల ఎల్‌వోసీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా ఇందువాసి గ్రామానికి చెందిన టి.పద్మమ్మ జయప్పకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధినుంచి రూ. 2లక్షల ఎల్‌వోసీని వారి ఇంటికెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, బీఆర్ఎస్ నాయకులు తిమ్మప్ప, బీఆర్ఎస్ నాయకులు గద్వాల తిమ్మప్ప, మేస్త్రి తిమ్మప్ప, డీలర్ తిమ్మప్ప, నరేందర్‌నాయక్, ఆంజనేయులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతలంగాణ- ధరూర్

కేటీదొడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ దంపతులు బీఎస్ కళావతి కేశవ్ హాజరై వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపిలు సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణ నాయుడు మండల అధ్యక్షుడు ఉరుకుందు, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు యుగేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వీరన్న, రంగారెడ్డి, ఆంజనేయులు, గోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేష్‌గౌడ్, మహేష్, మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తం, ఉపాధ్యక్షుడు జాంపల్లి భరత్ రెడ్డి, కౌన్సిలర్ టీ.శ్రీనుముదిరాజ్, జములమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్ శంకర్, బీఆర్ఎస్ యువ నాయకులు రైల్వే సతీష్, పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం



నవ తెలంగాణ- మరికల్

మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఐదో వార్షికోత్సవ సందర్భంగా మూడు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం శివాలయంలో శివ పార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. గ్రామస్తులు సర్పంచ్ పద్మమ్మ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శివరాం ప్రసాద్ శర్మ నర్వ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, నాయకులు బండారి చిన్న మల్లేష్, చింతలయ్య, సుదర్శన్ రెడ్డి అనంతరెడ్డి రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

నవతలంగాణ- ధరూర్

వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సాయుదా దళ డీఎస్పీ ఇమ్మానియేల్ హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాలమేరకు శుక్రవారం జిల్లాకేంద్రంలోని ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ కార్యాలయంలో వివిధ మండలాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోసులకు పట్టుబడిన 17 మందికి ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో డీఎస్పీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ట్రాఫిక్ సిబ్బంది శివకుమార్, కృష్ణ నాయుడు, రమేష్ పాల్గొన్నారు.

పేదలపై భారం తగ్గించాలి : సీపీఎం

నవతెలంగాణ-వీపనగండ్ల

కేంద్ర ప్రభుత్వం పేదప్రజలపై బారాలను తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న బారాలకు నిరసనగా ప్ల కార్డులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజలపై భారాలను మోపుతూ కార్పోరేట్ పెట్టుబడుదారులకు రాయితీలు కల్పిస్తూ పేద ప్రజలకు రాయితీలు కోత విధించడం జరుగుతుందని అన్నారు. ఉపాధి పథకంలో పనిచేసే కూలీలకు వేతనాలు కూలీలు పెంచకుండా బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం జరుగుతుందన్నారు రైతాంగానికి మద్దతు ధర కల్పించడం కల్పించడం లేదన్నారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ఆశన్న ఈశ్వర్ రామకృష్ణ నవీన్ తిరుపతయ్య రైతులు వెంకటయ్య ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



నవ తలంగాణ- నర్వ

మండలకేంద్రంలో ఎస్ఐ విక్రమ్ ఆధ్వర్యంలో శక్రవారం వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ విక్రమ్ మాట్లాడుతూ వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన రిజిస్ట్రేషన్ కాగితాలు కలిగి ఉండాలన్నారు. సరైన అనుమతి పత్రాలు, లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలు లేనివారికి చలాన్‌లు విధించారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు పెండింగ్‌నున్న ఈ చలనాలను వెంటనే చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ- ధరూర్

ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మునిసిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76 ప్రభుత్వ జీఓ. ల ప్రకారం చేయాల్సిన క్రమబద్ధీకరణ, పోడు భూములు, ఆయిల్ పామ్ సాగుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ తో కలిసి కల్లెక్టరేట్ సమావేశం హాలు నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పట్టాలు లేకుండా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది గ్రామకంఠం, శిఖం , వక్ఫ్, దేవాదాయ భూముల తదితర వివరాలను ప్రోఫార్మా 1 ప్రకారం సేకరించామని, సదరు భూమి క్రమబద్ధీకరణ చేసేందుకు గల అవకాశం, ప్రాతిపదిక, అనుసరించాల్సిన విధానంపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్‌లకు సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58, 59 ప్రకారం ప్రభుత్వ భూములు, గ్రామ కంఠం, ఆబాది తదితర కారణాల వల్ల హెూల్డ్ లో పెట్టిన దరఖాస్తులు మరోసారి పరిశీలించాలన్నారు. ప్రోప్రొఫార్మా 1 ప్రకారం సేకరించిన సమాచారం, సదరు దరఖాస్తులను సరిచూసుకోని నిర్ణయం తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 25 పని దినాలలో 51.86 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు



నిర్వహించామని, జిల్లాలకు చేరే ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల పంపిణీ పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్‌లో వెంటనే నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా కంటివెలుగు శిబిరాలను పర్యటించి నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. వేసవి దృష్ట్యా క్యాంపుల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ.. గట్టు మండలం మిట్టదొడ్డిలో నిర్వహిస్తున్న కంటివెలుగు క్యాంప్‌ను సందర్శించి, అక్కడి ప్రజలతో మాట్లాడి కంటివెలుగు కార్యక్రమానికి మంచి ప్రోగ్రెస్ ఉందన్నారు. ప్రిస్క్రిప్షన్ అద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ అపుర్వ్‌చౌహాన్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ శశికళ, డాక్టర్ సిద్దప్ప, వ్యవసాయ అధికారి గోవింద్‌నాయక్, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, దివ్య, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ -ధరూర్

పనరావాస కేంద్రాలలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. శుక్రవారం కల్లెక్టరేట్ సమావేశ హాలులో జిల్లాలోని పునరావాసకేంద్రాలైనా ర్యాలంపాడు, నాగర్‌దొడ్డి, ఆలూరు, చిన్నోని పల్లె సెంటర్లలలో పనులు వేగంపెంచాలన్నారు. ర్యాలంపాడు ఎలక్ట్రిసిటీకి సం బంధించిన పనులు మొదలుపెట్టాలని, ఎస్టిమేట్ సబ్మిట్ చేయాలన్నారు. డ్రైనే జీలు, నీటిసరఫరా, రోడ్లుకు సంబంధించిన పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. నాగర్‌దొడ్డిలో మంజూరైన పనులు మొదలు పెట్టాలని, చిన్నోన్ని పల్లి, గట్టులిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆలస్యం చేయకుండా సంబంధిత ఇంజనీర్లు పను లు చెయించాలన్నారు. పెండింగ్ పనులను ప్రధాన్యతగా భావించి పూర్తి చేయా లని, ప్రతివారం పూర్తిచేసిన పనులకు సంబంధించిన నివేదికలు పంపాలని ఆదేశించారు. అనంతరం రెవెన్యూకు సంబంధించి తహ



సిల్దార్ల పరిధిలో డిసెంబర్ నెలవరకు పెండింగ్ ఉన్న ధరణికి సంబంధించి ఇనాం భూముల సమస్యలను తక్షణమే పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కులం, ఆదాయం సర్టిఫికేట్‌లు మీ సేవ ద్వారా ఇప్పించేందు కు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ ఈ శ్రీనివాసరావు, రహీముద్దీన్, ఆర్‌డీవో రాములు, విద్యుత్ అధికారులు, సంబంధిత మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో ఉపాధిహామీ పనులు నిర్వహించాలి

నవతెలంగాణ- గట్టు

మండలంలోని శుక్రవారం మండలపరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి డీపీవో శ్యాంసుందర్ హాజరై మాట్లాడారు.. ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధిహామీ పనులు పెద్ద మొత్తంలో ప్రారంభించాలని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులను సాంకేతిక సహాయకులను, ఫీల్డ్‌అసిస్టెంట్లు తెలియజేశారు. ఏ ఏ గ్రామాల్లో అయితే పని దినాలు తక్కువగా ఉందో అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా ఒక గ్రామం ఒక నర్సరీలో భాగంగా ప్రతి నర్సరీలో జెర్మినేషన్ వంద శాతం ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, ప్రతి నర్సరీలో షేర్ నెట్‌లను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఇంకా ఎక్కడైనా గ్రామాల్లో ఎంసీసీ నిబంధనలను పాటించాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఉండే కూలీలు వారి అకౌంట్లను ఎన్‌పీసీఐ బ్యాంక్, పోస్ట్‌ఆఫీస్‌లలో మ్యాపింగ్ చేసుకోవాలని, ఈ విధంగా మ్యాపిం



గ్‌చేసిన వారికి మాత్రమే చెల్లింపులు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోని ఎంపీడీవో చిన్నయ్య ఏపీవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డిని గెలిపించండి

- జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, శేర్ కృష్ణారెడ్డి నరసింహా

నవ తెలంగాణ- మరికల్

ఉపాధ్యాయుల సంక్షేమం, విద్య వ్యవస్థలో సమూల మార్పులు నాణ్యమైన విద్యకోసం, సామాజిక సేవకై అంకితమైన ఏవిఎన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నరసింహ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని పెద్దచింతకుంట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి వారు మాట్లాడారు.. ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏవిఎన్ రెడ్డిని బలపరిచిందని తెలిపారు. దాదాపు 15 సంవత్సరాల పాటు ప్రభుత్వ లెక్చరర్‌గా సేవలు అందించి విద్యారంగంపై సుదీర్ఘమైన అనుభవం కలిగిన ఏవిఎన్ రెడ్డిని గెలిపించడంతో ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలపై దృష్టి సారిస్తుంద న్నా



రు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు సురేష్, జ్ఞానేశ్వర్, కవిత, రాఘవేంద్ర, ఉపాధ్యాయులు సంజీవ్, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి



పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ-అలంపూర్

గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అలంపూర్ మండల పరిధిలోని క్యాతూర్, లింగనవాయి గ్రామపంచాయతీ కార్మికులతో గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు. అనంతరం ఈ నెల 12 నుండి 28వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామ పంచాయతీ కార్మికుల పాదయాత్ర సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ ఈ పాదయాత్ర ముగిసిన అనంతరం హైదరాబాద్ లోని ఇందిరా పార్కు దగ్గర భారీ బహిరంగ సభతో ముగుస్తుందని తెలిపారు. ఈ సభకు గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గ్రామాల్లో పనిచేసే గ్రామ పంచాయతీ కార్మికులకు ఇప్పటికీ డ్రెస్ కోడ్ లేదని, గ్రామాల్లో పంచాయతీ కార్మికులుగా గుర్తింపు లేకుండా పోతోందని, ఒక్కో గ్రామంలో ఒక్కో రకంగా వేతనాలు ఇస్తున్నారని, 6 వేల రూపాయల నుండి 8వేల 500 రూపాయలు ఇస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి గ్రామ పంచాయతీ సిబ్బందికి చట్టాలు వర్తించ కుండ చేస్తోందని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, జిఓ నె%శీ%.60 ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు నెలకు 15వేల 600 రూపాయలు ఇవ్వాలని డిమాండు చేశారు. క్యాతూర్ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శిగా దాసరి మద్దిలేటి, అధ్యకుడుగా గోవిందు, లింగనవాయి గ్రామ పంచాయతీ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎమ్.మహెదర్, అధ్యక్షుడుగా పి. సింధు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం

నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని నిల్ గుర్తి గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా నవీన్ కుమార్, ఎంఈఓగా, సాయిశ్రుతి, డీఈవోగా అనిల్, సుమారు 25మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో ఇది మరచిపోని రోజుగా నిలిచిపోతుందన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అటువంటి వృత్తి పైన ఈ కార్యక్రమం ద్వారా ఆసక్తి, గౌరవం పెంపొందుతుందని, తరగతిగదిలో ఉపాధ్యాయుల తపన, కృషి దీని ద్వారా ప్రత్యక్షంగా తెలుసు కొగలుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మరికల్:

మండలంలోని పసుపుల గ్రామం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడంతోపాటు, అధికారులుగా చక్కగా వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.శ్రావణి, ఉపాధ్యాయులు నవీన్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..



మరికల్‌లో..

నేడు తమ్మినేని వీరభద్రం రాక

నవ తెలంగాణ -గట్టు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే, ఎంపీ తమ్మినేని వీరభద్రం వస్తున్నట్లు సీపీఎం జిల్లా నాయకులు వీవీ నరసింహ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు చిన్నోనిపల్లి రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన రైతుల ఆదుకోవాలని గత సంవత్సరం కాలంగా రైతులు చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలిపేందుకు వారికి మద్దతుగా మాట్లాడడానికి వస్తున్నారని, మండలంలోని సీపీఎం సభ్యులు, సానుభూతిపరులు, శ్రామిక వర్గం హాజరు కావాలన్నారు. 12 గంటలకు కలెక్టర్ కార్యాలయం ఎదుట అక్షయ బాంకెట్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా విస్తృత సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ కా ర్యక్రమంలోని సీపీఎం జిల్లా నాయకులు ఏ నర్మద, మండల కార్యదర్శి ఆం జనేయులు, మండలకమిటీ సభ్యులు నారాయణ, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందజేత

నవ తెలంగాణ -గట్టు

మండలంలోని ఎండలో పనిచేస్తున్న కూలీలకు ఎండ వడ దెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూపర్వైజర్ మక్బుద్ తెలియజేశారు. కూలీలు ప్రతిరోజు గంటకొకసారి ఓఆర్ఎస్ తాగాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉండడంతో నీరు కూడా ఎక్కువ తాగాలని తెలియజేశారు. అదేవిధంగా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.

ఆకస్మికంగా అంగన్‌వాడీ తనిఖీ



నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని మొగ్దుంపూర్‌లో శుక్రవారం ఐసీడీఎస్ సూపర్వైజర్ గీత అంగన్వాడీ సెంటర్‌ను తనిఖీ చేశారు. అంగన్‌వాడీ టీచర్‌ను బాలింతలకు, గర్భిణులకు అందే పౌష్టికాహారం ఉపయోగంపై అడిగి తెలుసుకున్నారు. అలాగే పిల్లల బరువు బాలామృతం, గుడ్లు సరఫరా వాటి ఉపయోగం తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడీ సెంటర్లకు తనిఖీచేసి పిల్లల సంఖ్యరిజిస్టర్ నమోదైన పిల్లల, గర్భిణులు, బాలింతల వివరాలను పరిశీలించారు. అనంతరం సెంటర్లో పిల్లలు చేసే యాక్టివేట్‌ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వరలక్ష్మి, పద్మావతితోపాటు ఆయాలు పాల్గొన్నారు.

కమ్యూనిటిహాల్ నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-ధరూర్

మండల పరిధిలోని అలవలపాడులో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సారథ్యంలో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్స్ ఫంక్షన్‌హాల్ గ్రామానికి బీసీ, ఎస్సీలకు సంబంధించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్స్ ఫంక్షన్ హాల్స్ మంజూరైంది. శుక్రవారం కొనసాగుతున్న కమ్యూనిటిహాల్ నిర్మాణ పనులను సర్పంచ్ ఈరన్న గౌడ్ పరిశీలించారు. త్వరలోనే అన్నిసౌకర్యాలు, సదుపాయాలతో నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తెస్తామన్నారు

విద్యుదాఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ -గట్టు

విద్యుదాఘాతంతో రైతుమృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఇందువాసిలో చోటుచేసుకుంది. ఎస్సై పవన్‌కుమార్ కథనం ప్రకారం.. ఇందువాసి గ్రామానికి చెందిన బోయవెంకటేష్ (30) గురువారం రాత్రి అన్నం తిని పొలానికి నీళ్లు పెట్టాలని వెళ్లాడు. పొలం వద్ద మోటార్ స్టార్ట్ కాకపోవడంతో విద్యుత్‌స్తంభం ఎక్కి మరమ్మతులు చేస్తుండగా ఆకస్మాత్తుగా చేతికి విద్యుత్‌వైర్లు తగిలి కిందపడి మృతిచెందాడు. ఇంటికి ఇంకా రాకపోవడంతో శుక్రవారం ఉదయం పొలానికి వెళ్లి కుటుంబసభ్యులు చూసేసరికి కిందపడి మృతి చెందాడు. విషయం పోలీస్‌స్టేషన్‌కి సమాచారం తెలియజేశారు. పోలీస్‌సిబ్బంది జరిగిన సంఘటనస్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టంకోసం శవాన్ని గద్వాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. తండ్రి భీమన్న ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నను గెలిపించండి



నవ తెలంగాణ- గట్టు

ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నను ఓటు వేసి గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావరవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎమ్మెల్సీ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ అభ్యర్థి గత మూడున్నర శతాబ్దలుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోను రాష్ట్ర కమిటీలోను నాయకత్వ బాధ్యతలు నిర్వహించి ఉపాధ్యాయులకు విద్యారంగానికి సేవలు అందించాలన్నారు. పీఆర్సీ, బదిలీలు ప్రమోషన్‌ల సాధనకు ప్రభావవంతమైన పోరాటాలను నడపడంలో టీఎస్‌యూటీఎఫ్ కీలక భూమిక పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె. తిప్పన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు డి. రమేష్, జిల్లా కో-శాధికారి చక్రధర్, జిల్లా కార్యదర్శిలు రమణ, బీసన్న, తిలక్, ఉస్సేని, తిమ్మప్ప పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలి

నవతెలంగాణ- ధరూర్

జిల్లాలో ప్రభుత్వ బాలికల కళా శాల భవన నిర్మాణ పనులను మార్చి 15 వరకు పూర్తిచేసి ప్రారంబానికి సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్ లో ఇంటర్మీడియట్ కో -ఆర్డి నేటర్, ఇ డబ్ల్యుఐ డీసీ, ఇరిగేషన్ ఇంజినీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూ. 1.50 లక్షలతో చేపట్టిన ప్రభుత్వ బాలికల కళాశాల నిర్మాణ పనులను మార్చి 15 వరకు పూర్తి చేయాలన్నారు. ప్లాస్టింగ్, పెయిన్టింగ్ , ఎలక్ట్రిసిటీ పనులన్నీ పూర్తి చేయాలన్నారు. రెండు పడకల గదుల నిర్మాణ పనులకు సంబంధించి ఆయన మాట్లాడుతూ టెండర్ పూర్తి వాటికి నిర్మాణ పనులు ఎప్పటికి వరకు పూర్తి చేస్తారని అడిగి తెలుసు కున్నారు. ఆర్‌టీసీ బస్టాండ్ లో ఫ్లోరింగ్ , ప్లాస్టింగ్ , ఫినిషింగ్ నిర్మాణ పనులు ఉన్నాయని, ఏప్రిల్ వరకు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ తెలుపగా, ఎక్కువ మంది టీంలను పెట్టి మార్చి 21 వరకు పూర్తయ్యేవిధంగా చూ దాలన్నారు. జూరాల ప్రాజెక్ట్ దగరలో నిర్మాణం చేస్తున్న టూరిజం పార్క్ మ్యాప్‌ను పరిశీలించారు. 15 కోట్లతో 72 ఎకరాలలో టూరిజం పార్క్ అభివృధి పనులు వేగంగా జరగాలని టూరిజం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్‌ఈ శ్రీనివాసరావు, ఇంటర్మీడియేట్ కో ఆర్డినేటర్ హృదయ రాజు, టూరిజం డీ ఈ హనుమంతు రెడ్డి, ఆర్టీసీ మేనేజర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఏర్పాటు పోలింగ్ బూత్ న శుక్రవారం ఆర్డీవో పద్మావతి పరిశీలించారు. 33 పోలింగ్ బూత్ లో 61 ఓట్లు ఉన్నాయని పేర్కొన్నారు. కరెంటు తాగునీటి వసతి వసతులు ఉన్నాయా అని తాహసీల్దార్‌ను తెలుసుకున్నారు. అన్ని వసతులు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు .